VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 29-04-2023 | సంపుటి : 04 | సంచిక : 211 | పేజీలు : 4 | వెల : రూ 3-00

# స్పందనకు మారుపేరు..జగనన్నకు చెబుదాం



గుంటూరు,ఏప్రిల్28 : స్పందన ఇప్పుడు జగనన్నకు చెబుదాంగా మారింది. దీనిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్నకు చెబుదాం, పేదలందరికీ ఇళ్లు, జగనన్న భూ హక్కు , భూ రక్ష పథకం, నాడు-నేడుపై సీఎం సమీక్షించారు. చాలా ప్రతిష్టాత్మకంగా మే 9న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని.. దీనికోసం 1902 హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు చేశామని సీఎం అన్నారు. చాలా ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం. మనం ఇప్పటికే స్పందన నిర్వహిస్తున్నాం. స్పందనకు మరింత మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం. నాణ్యమైన

## మే 9న కార్యక్రమం ప్రారంభించనున్న సిఎం
## అధికారులతో సమీక్షలో స్పష్టం చేసిన జగన్

సేవలను ప్రజలకు అందించడమే జగనన్నకు చెబుదాం. ఇండివిద్యువల్ గ్రీవెన్సెస్‌ను అత్యంత నాణ్యంగా పరిష్కరించడమే దీని ఉద్దేశం. హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే.. దాని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలని సీఎం అన్నారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో స్పందన కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం వైయస్.జగన్ సమీక్షించారు. .విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కే వీ రాజేంద్ర నాథ్ రెడ్డి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, వాణిజ్యపన్నులు శాఖ కమిషనర్ గిరిజాశంకర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఐటీ శాఖ కార్యదర్శి కోన శశధర్, ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్ బాబు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ (మౌలిక వసతులు కల్పన) కాటమనేని భాస్కర్, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, ఆర్ అండ్ బీ కార్యదర్శి పీ ఎస్ ప్రద్యుమ్న, పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్ అరుణ్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమారి, సెర్ప్ సీఈఓ ఏ ఎండి ఇంతియాజ్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ నివాస్, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ లక్ష్మీషా, డీఐజీ గోపీనాథ్ జెట్టి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు..

# దళిత ద్రోహి జగన్

## ప్రజల్లోకి దీన్ని తీసుకెళ్లాలి
## టిడిపి హయాంలోనే దళితులకు న్యాయం
## దళితవర్గాల ఆత్మీయ సమ్మేళనంలో చంద్రబాబు







గుంటూరు,ఏప్రిల్28 : తెలుగుదేశం పార్టీ పుట్టిన తర్వాతే ఎస్సీ, ఎస్టీలకు అన్ని రకాల పథకాలు, పదవులు దక్కాయని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో దళిత వర్గాలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ కాలనీల్లో రహదారులు సహా అన్ని సౌకర్యాలు కల్పించామని.. 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. టిడిపి హయాంలో మొత్తం 28 పథకాలు ఇస్తే.. వైకాపా గెలిచాక కార్పొరేషన్‌లు పెట్టడం తప్ప ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ పెట్టడమే కాదు.. అమలు చేసే పరిస్థితి ఉండాలని సూచించారు. 2001లో జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశామన్నారు. అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పుడు ఆ పథకానికి అంబేడ్కర్ పేరు తీసేసి.. జగన్ పేరు పెట్టుకున్నారని చంద్రబాబు విమర్శించారు. గడప గడపకు వెళ్లాలన్నాడు.. స్టిక్కర్ వేయమంటున్నాడు. జగన్ ఫొటో ఉండాల్సింది ఇంటి తలుపుల మీద కాదు.. పోలీస్ స్టేషనులో జగన్ ఫొటో ఉండాలని బాబు అన్నారు. యర్రగొండపాలెంలో మనపైనే దాడి చేసి.. మనకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలనుకున్నారని మండిపడ్డారు. జగన్ కోడి కత్తి డ్రామా ఆడారన్నారు. జగన్ కళ్లల్లో ఆనందం చూడడానికి కత్తితో పొడిచానని.. కోడికత్తి శీనే చెప్పాడని తెలిపారు. కోడికత్తి శీనును ఐదేళ్లుగా జైల్లో మగ్గేలా చేస్తున్నారని.. ఏ మాత్రం అవకాశం ఉన్నా కోడికత్తి శీనును కూడా చంపేస్తారేమో అంటూ అనుమానం వ్యక్తం చేశారు. సలహాదారులుగా దళితులను ఎందుకు నియమించలేదు.. వారికి అర్హత లేదని జగన్ భావిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. వైస్ ఛాన్సలర్లుగా దళితులు పనికి రారా అంటూ నిలదీశారు. యర్రగొండపాలెంలో నేనేమన్నాను...?. గతంలో వ్యవసాయం దండగ అన్నానని దుష్ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు నేనేదో దళితులను విమర్శించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లోకేష్ జగన్ను తిడితే.. ఎస్సీలను తిట్టినట్టుగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దళిత ద్రోహి జగన్ అనే విషయాన్ని బలంగా చెప్పాలి. మంత్రి సురేష్ బట్టలిప్పేసి.. రోడ్ మీదకు వచ్చి వీరంగం వేశారు. అసలు బట్టలిప్పాల్సిన అవసరమేంటీ..?. నా మీద దాడి చేస్తే.. ఎన్‌ఎస్జీ కమాండోలతో కాల్పులు జరిగేలా ప్లాన్ చేశారు. ఇలాంటి పనులు చేసేవాడు ఓ మనిషా..? జగన్ సైకో అంటూ చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# విజయవాడకు చేరుకున్న తలైవా రజనీకాంత్

## గన్నవరంలో ఘనంగా స్వాగతం పలికిన బాలకృష్ణ
## ఇద్దరూ కలసి నోవాటెల్ హోటల్‌కు చేరిక



అమరావతి,ఏప్రిల్28: స్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు అంకురార్పణ సభలో పాల్గొనేందుకు తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ శుక్రవారం ఉదయం విజయవాడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్‌పోర్టులోరజినీకాంత్‌కు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ స్వాగతం పలికారు. బాలయ్యను చూడగానే సూపర్‌స్టార్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఎలా ఉన్నారంటూ రజనీకాంత్, బాలయ్య పరస్పరం పలకరించుకున్నారు. ఆపై ఒకే కారులో ఇరువురు నోవోటెల్‌కు బయలుదేరి వెళ్లారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు వచ్చినందుకు రజనీకాంత్‌కు బాలకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నగారి కార్యక్రమానికి రాకుండా ఉండగలనా అంటూ సూపర్‌స్టార్ వ్యాఖ్యానించారు. నోవోటెల్ హోటల్‌కు వెళ్లిన వెంటనే రజినీకాంత్‌తో బాలయ్య కాసేపు సమావేశమయ్యారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన రజినీకాంత్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు తన ఇంటికి ఆహ్వానించారు. దీంతో సాయంత్రం చంద్రబాబు ఇంటికి సూపర్ స్టార్ రజనీకాంత్ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా సూపర్‌స్టార్‌కు చంద్రబాబు తేనేటి విందు ఇవ్వనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి సూపర్ స్టార్ రజినీకాంత్, నందమూరి బాలకృష్ణ రానున్నారు. సాయంత్రం ఐదు గంటలకు చంద్రబాబు, రజనీకాంత్, నందమూరి బాలకృష్ణ ఒకేసారి ఉండవల్లి నివాసం నుంచి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సభ వద్దకు వెళ్ళనున్నారు. సాయంత్రం పోరంకి అనుమోలు గార్డెన్స్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల సభ జరుగనుంది. ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలపై ఈరోజు రెండు పుస్తకాల విడుదల చేయనున్నారు. ఎన్టీఆర్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాలు, ప్రజల్ని చైతన్య పరుస్తూ వివిధ వేదికల మీద చేసిన ప్రసంగాలతో కూడిన రెండు పుస్తకాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ రజినీకాంత్, టీడీపీ అధినేత చంద్రబాబు నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన నున్నారు. అలాగే ఎన్టీఆర్‌పై తొలి పుస్తకం రాసిన సీనియర్ జర్నలిస్టు ఎస్. వెంకటనారాయణ సభలో పాల్గొననున్నారు. గతంలో 2004 కృష్ణానది పుష్కరాల సందర్భంలో కృష్ణాజిల్లాకు వచ్చిన రజినీకాంత్.. మళ్లీ ఇప్పుడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకల అంకురార్పణ సభలో పాల్గొనేందుకు విజయవాడకు చేరుకున్నారు.

# వైఎస్ వివేకా కేసుల కీలక పరిణామం

## సిబిఐ దర్యాప్తులో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు
## ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరణ




హైదరాబాద్,ఏప్రిల్28 : వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ముందస్తు బెయిల్‌పై ఇవాళ వాదనలు వినిపించినా తీర్పు ఇవ్వడం కుదరదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఇప్పటికిప్పుడు వాదనలు వినాలంటూ.. కోర్టు మీద ఒత్తిడి చేయొద్దని కూడా హైకోర్టు తెలిపింది. 29నుంచి హైకోర్టుకు సెలవులు కావడంతో వెకేషన్ తర్వాతే తీర్పు ఇస్తామని ధర్మాసనం తెలిపింది. అయితే ఈ కేసులో అర్జెన్సీ ఉందని అటు వైఎస్ సునీతారెడ్డి.. ఇటు వైఎస్ అవినాష్ తరఫు లాయర్లు కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్‌పై తీర్పు అన్ని రోజులు రిజర్వ్‌లో పెట్టడం బాగుండదని.. అత్యవసరమైతే చీఫ్ కోర్టును అభ్యర్థించాలని హైకోర్టు సూచించింది. అంతేకాదు.. కేసును వెకేషన్ బెంచ్‌కు మార్చుకోవచ్చని హైకోర్టు ఇరు పక్షాలకు సూచించింది. సీజే ఎదుట మెన్షన్ చేసి ఆ÷-జ్గ÷న్సీ ఉందని చెబితే.. ఆయన నిర్ణయం తీసుకుంటారని హైకోర్టు తెలిపింది. సీబీఐ తన పని తాను చేసుకోవచ్చా అని దర్యాప్తు సంస్థ తరఫు న్యాయవాది న్యాయస్థానాన్ని అడిగారు. ఈ వ్యవహారంలో తాము కలుగ జేసుకోలేమని న్యాయస్థానం తేల్చిచెప్పింది. దీంతో హైకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకున్నట్లయ్యింది. సుప్రీంకోర్టు డైరెక్షన్ స్పష్టంగా ఉన్నాయని తెలిపిన న్యాయస్థానం.. సీబీఐ విచారణ చేసుకోవచ్చని చెప్పింది. ఈ పరిస్థితుల్లో ముందోస్తు బెయిల్ ఇవ్వలేమని మరోసారి న్యాయస్థానం తెలిపింది. బెయిల్ పిటిషన్ తేలేవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆపాలని కోరిన పిటిషనర్ కోరగా.. సుప్రీంకోర్టు ఉత్వర్వులు నేపథ్యంలో వేము కలుగజేసుకోలేమని హైకోర్టు తెలిపింది. అనంతరం ఇలా ఇరు వాదనలు విన్న తర్వాత విచారణ జూన్-05కు వాయిదా వేసింది. 2 వారాలైన తదుపరి చర్యలు తీసుకోకుండా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని అవినాష్ తరపు లాయర్లు కోర్టు కోరారు. తదుపరి చర్యలు సీబీఐ తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు తేల్చి చెప్పేసింది. మరోవైపు.. సీబీఐ కోర్టుకు వివేకా హత్య కేసు నిందితులు హాజరయ్యారు. నలుగురు నిందితులను కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. సీబీఐ కోర్టుకు ప్రధాన నిందితుడు ఎ1 ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి కోర్టుకు హాజరజయ్యారు. దీనిపై తదుపరి విచారణ జూన్- 2కి వాయిదా వేసింది. మరోవైపు.. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు గడువు జూన్ 30 వరకే ఉండటంతో హైకోర్టు సూచన తర్వాత అధికారులు ఏం చేయబోతున్నారనే దానిపై కూడా ఆసక్తి నెలకొంది.

# గ్రామ సచివాలయాల్లో విద్యుత్ ఫిర్యాదులు

## పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

తిరుపతి,ఏప్రిల్28 : ఇక పై గ్రామ వార్డు సచివాలయంలో కూడా విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు తిరుపతి కలెక్టరేట్‌లో పోర్టల్‌ను రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఎస్పిడిసిఎల్ పరిధిలో ఇకపై సచివాలయంలో కూడా విద్యుత్ ఫిర్యాదులు స్వీకరణ జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. అనేక అంశాల పై రివ్యూ నిర్వహించామని అనేక సమస్యలపై ఈ సమావేశంలో దృష్టి సారించామని మంత్రి తెలిపారు. గత ఏడాది అత్యధికంగా ఒక రోజులో 232 మిలియన్ యూనిట్లు వినియోగిస్తే... ఈ ఏడాది 248 మిలియన్ యూనిట్లు అందించాం అన్నారు. ఎక్కడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది ఒక నిదర్శనం అని మంత్రి తెలిపారు. పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. అధికారులు శ్రమిస్తున్నారు, మరింత బాధ్యతతో పని చేయాలి. గ్రామ, వార్డ్ సచివాలయంలో ఫిర్యాదులు కోసం పోర్టల్ ప్రారంభించాం. రైతులను, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఉపయోగపడుతుంది. ఇంతకముందు 45 సేవలు అందిస్తున్నాం, తాజాగా మరో 12 సేవలు పొందుపరిచాం. సచివాలయంలో ఫిర్యాదు ద్వారా స్థానికంగా ఉండే అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరిస్తారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నట్లు మంత్రి పెద్ది రెడ్డి తెలిపారు.




# తిరుపతి చేరుకున్న గవర్నర్ నజీర్

## ఘనంగా స్వాగతించిన జిల్లా అధికారులు

తిరుపతి,ఏప్రిల్28 : రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం లభించింది. రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఏడవ కాన్వోకేషన్ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ వారికి ఘన స్వాగతం లభించింది.వీరి వెంట గవర్నర్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఉన్నారు. జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, వేదిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సదాశివమూర్తి తదితరులు, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సిరాజ్ భాషా ఘన స్వాగతం పలికారు. వీరితో పాటుగా లైజన్ ఆఫీసర్ చెన్నయ్య, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ రాజ్ కిషోర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయం నుండి శ్రీ పద్మావతి అతిథి గృహం తిరుపతికి చేరుకున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి టీటీడీ ఈవో ధర్మారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టీటీడీ సివీ ఎస్వో నరసింహ కిషోర్ వారు సాదర స్వాగతం పలికారు.



# సంపాదకీయం

శనివారం 29-04-2023

## అందరి చూపు... కర్ణాటక వైపు...

224 మంది సభ్యుల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోరు మొదలైంది. కర్ణాటక ఓటర్లు కొత్త ఎన్నికల ట్రెండును మొదలు పెడతారా, లేక పాత రాజకీయ సంప్రదాయాన్నే పాటిస్తారా అనేది ప్రశ్న.దాదాపు నాలుగు దశాబ్దాలుగా కర్ణాటక ఎన్నడూ అధి కారంలో ఉన్న పార్టీకి తిరిగి గట్టి మెజారిటీని కట్టబెట్టలేదు. చివరిసారిగా రామకృష్ణ హెగ్డే నేతృత్వంలోని జనతా పార్టీ 1985లో రెండోసారి కూడా స్పష్టమైన మెజారిటీని సాధించింది.మే 10న ఎన్నికలు జరిగి, 13న ఫలితాలు వెలువడుతాయి. నాలుగు దశాబ్దాల రాష్ట్ర చరిత్రలో అధికారంలో ఉన్న పార్టీ తిరిగి గెలుపొందలేదు. దీన్ని తిరగరాయాలని బీజేపీ అనుకుంటోంది. సంప్రదాయ ధోరణి మీద నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ అదే తనను మెజారిటీ మార్కు దాటిస్తుందని ఆశిస్తోంది.మూడవ స్థానంలో ఉన్న జేడీఎస్, మళ్లీ కింగ్ మేకర్‌గా ఆవిర్భవించే, వీలైతే కింగ్ అయ్యే అవకాశం కోసం ఎదురుచూస్తోంది. చాలామంది ఓటర్లు ఎన్నికల ప్రకటనకు చాలాముందుగానే తాము ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నది నిర్ణయించుకుంటున్నట్లు గత సర్వేలు సూచిస్తున్నాయి. అందువల్ల ఊగిసలాడే ఓటర్లకు ప్రాధాన్యం పెరుగుతుంది.అధికారికంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల సమరం ప్రారంభమైంది. సుమారు నెల రోజుల్లో రాష్ట్ర రాజకీయ సంక్లిష్టత విషయంలో ఒక స్పష్టత వస్తుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎన్నడూ మెజారిటీతో గెలుపొందలేదు.2008లో, 2018లో అది మెజారిటీకి సమీ పంలోకి వచ్చింది. 2008లో స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో అది మెజారిటీని సాధించగలిగింది. 2018లో కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేల రాజీనామా వల్ల బీజేపీ మెజారిటీ సాధించుకుంది. ఈ రెండు ధోరణులను ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ తిరగరాయా లని ఆశ పడుతోంది.సంప్రదాయ ధోరణి మీద నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ అదే తనను మెజారిటీ మార్కు దాటిస్తుందని అనుకుంటోంది. మూడవ స్థానంలో దూరంగా ఉన్న జేడీఎస్, ఏ పార్టీ కూడా మెజారిటీ సాధించని స్థితిలో అసెంబ్లీలో అధికారంపై ఆశలు పెట్టుకుంటోంది. మళ్లీ ఒకసారి కింగ్ మేకర్‌గా ఆవిర్భవించే అవకాశం కోసం, వీలైతే మరో సారి కింగ్ అయ్యే అవకాశం కోసం ఎదురుచూస్తోంది.మరోవైపున కర్ణాటకలో నాలుగు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ మరోసారి రాష్ట్రాన్ని నిలుపుకొనేందుకు సకల ప్రయ త్నాలూ చేస్తోంది. చతుర్ముఖ వ్యూహంతో అది పనిచేస్తోంది. కేంద్రప్రభుత్వం, దాని నాయకత్వానికి స్పష్టంగా ప్రాధాన్యత ఇస్తున్నారు. గత మూడు నెలలుగా జరుగుతున్నది ఒక సూచిక అనుకుంటే, కేంద్ర నాయకత్వమే నేరుగా ఈ ప్రచారానికి నాయకత్వం వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రదర్శించు కోవడంపై దృష్టి పెడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం గురించి ఏదైనా ప్రస్తా వించడం, కొంత ఆలస్యమైన రెండో ఆలోచనగానే కనబడుతోంది. తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి అధికారంలో ఉంటు న్నప్పటికీ వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బీజేపీ అసెంబ్లీ ఎన్నికలకు వెళుతోంది. రాష్ట్ర నాయకులలో మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్ప స్పష్టంగానే పార్టీ తరపున స్టార్ క్యాంపెయినర్‌గా ఉంటారు.రాష్ట్రంలో పార్టీని నిర్మించి ఘనత ఆయ నదే. ఆయన కరిష్మా ఆధారంగానే నిలబడాలని బీజేపీ ఆశలు పెట్టు కుంటోంది. అయితే ఈసారి కాస్త తేడా ఉంది. తాను ఈ దఫా ఎన్ని కల్లో పోటీ చేయనని యడ్యూరప్ప ప్రకటించారు. ఇంతకుముందటి ఎన్నికల్లో పార్టీ తరపున ఆయన ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందు కొచ్చారు. ఇదేమైనా వ్యత్యాసం తేగలదేమో చూడటం ఆసక్తికరం. ఉత్తర, కోస్తా కర్ణాటకలో తనకున్న సాంప్రదాయిక మద్దతును నిలబెట్టుకోవలసిన అవసరం బీజేపీకి ఉంది. అలాగే పాత మైసూర్ ప్రాంతంలోకి చొచ్చుకు పోవాల్సిన అవసరం కూడా ఉంది. ఈ మైసూరు ప్రాంతంలో ఎక్కువగా కాంగ్రెస్, జేడీఎస్ మధ్యే పోటీ ఉంటోంది. అవసరమైన మెజారిటీని సాధించాలంటే ఉత్తర కర్ణా టకలో తన బలమైన ఉనికిని నిలబెట్టుకుంటూనే, పాత మైసూరులో బీజేపీ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.రాష్ట్రంలోని ఆ ప్రాంతంలో బీజేపీ జాతీయ నాయకులు పదేపదే పర్యటనలు చేస్తుండటం దీన్నే తేటతెల్లం చేస్తోంది. చివరగా, కర్ణాటకలో విస్తృతమైన సామాజిక ఏకీభావాన్ని నిర్మించడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోంది. పార్టీకి లింగాయతులు తమ మద్దతును ఎప్పటిలా కొనసాగిస్తారని నమ్ముతూనే వక్కళిగలు, ఓబీసీలు, దళితుల మద్దతును కూడగట్టుకోవాలని బీజేపీ ప్రయత్ని స్తోంది. రిజర్వేషన్ కోటాను తిరగరాయడం ఈ కులాల్లోకి వ్యాప్తి చెందే లక్ష్యంలో భాగమేనని చెప్పాలి. కర్ణాటకలో కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రధాన పక్షంగానే ఉంటూ వచ్చింది. కానీ ముఠాతత్వం, కీలక సమయాల్లో ఐక్యతా లేమి కారణంగా పార్టీ మట్టికొట్టుకుపోతోంది. అయితే, ఐక్యత లేకుండా ఈ దఫా ఎన్నికల్లో మెజారిటీ వచ్చే అవకాశం కలగానే మిగిలిపోతుందని పార్టీ, ప్రత్యేకించి దాని రాష్ట్ర నాయకత్వం గుర్తిస్తోంది. ఇద్దరు కీలక నేతలు సిద్ధ రామయ్య, శివకుమార్ ముఖ్యమంత్రి పదవిపై తమ ఆకాంక్షలను ఇప్పటికే ప్రకటించారు.అయితే తమ లక్ష్మణ రేఖను మాత్రం వారు దాటలేదు. ఎన్నికల అనంతరమే ముఖ్య మంత్రి అభ్యర్థి నిర్ణయం జరుగుతుందని వీరు ప్రకటించారు. పార్టీలో ఐక్యత కొన సాగుతుందో లేదో తేల్చడానికి అభ్యర్థులకు టికెట్ల పంపిణీ సమయమే లిట్మస్ పరీక్ష అవుతుంది ఇంతవరకు పార్టీ స్థానిక సమ స్యలపై, బీజేపీ పాలనపై దృష్టి పెట్టింది. అయితే, లోక్‌సభ నుంచి రాహుల్ గాంధీ బహిష్కరణను కూడా తమ ప్రచా రంలో అదనపు అంశంగా జోడించింది. సాంప్రదాయకంగా మద్దతు పొందుతున్న పలు వర్గాల పొత్తును కాంగ్రెస్ పట్టుదలతో సాధించిందని గుర్తుంచుకోవాలి .జేడీఎస్ పార్టీ సుదూరంలోని మూడవ శక్తిగా కొనసాగుతోంది. కాంగ్రెస్‌తో పొత్తు కారణంగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ రాజకీయంగా పెను నష్టాన్ని చవిచూసింది. దాంతో పాత మైసూరు రీజియన్లోని జేడీఎస్ సాంప్రదాయిక పునాదిలోకి బీజేపీ చొచ్చుకు వెళ్లడానికి ఇది అనుమతించింది. అయితే కాంగ్రెస్, బీజేపీ రెండూ తమ పార్టీతో టచ్‌లో ఉంటున్నాయని చెప్పడం ద్వారా జేడీఎస్ నేత కుమారస్వామి రాజకీయంగా సంచలనం సృష్టించారు.చాలామంది ఓటర్లు ఎన్నికల ప్రకటనకు చాలాముందుగానే తాము ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నది నిర్ణయించుకుంటున్నట్లు గత కొన్నేళ్లలో లోక్‌నీతి?సీఎస్‌డీఎస్ జరిపిన పోల్ అనంతర సర్వేలు సూచిస్తున్నాయి. క్రితంసారి కర్ణాటక ఎన్నికల విషయంలో ఇదే నిజమైంది. కొంతమేరకు ఇది రాజకీయ పోలరైజేషన్‌ను ప్రతిఫలించిందిఈ పార్టీలకు ఉన్న నిబద్ధ ఓటర్ల రీత్యా, ఇది అంత ఆశ్చర్యం కలిగించదు. అందువల్ల ఊగిసలాడే ఓటర్లకు ప్రాధాన్యత పెరుగుతుంది. కాబట్టి రాబోయే రోజుల్లో ఈ ఓటర్లను తమవైపు తిప్పుకొనే ప్రయత్నాలు తీవ్రమవుతాయి.

# వరుస జీవోలతో సమస్య కొలిక్కి వచ్చేనా

విజయవాడ, ఏప్రిల్ 28, ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగ సంఘ నేతలతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావశంలో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. డీఏలు, గ్రామ గ్రామ సచివాలయ ఉ ద్యోగుల ప్రొబేషన్ , ఏరియర్స్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ వాటిపై చర్చించారు. అయితే ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలుస్తోంది. అన్ని అంశాలను టైం బాండ్ ఉంది..వచ్చే నెల 1 నుంచి జీఓ లు వస్తాయని ఉద్యోగ సంఘనేతలకు మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. కొత్త కొత్త పీఆర్సీ పై కూడా చర్చ జరిగిందని... . సీఎం తో చర్చించిన తర్వాత కొత్త పీఆర్సీ కమిటీ పై ప్రకటన ఉంటుంది ఉంటుందని తెలిపారు. మాతో ఉన్న సంఘాలను మాత్రమే సమావేశం జరిగిందని.. కొంతమంది ఉద్యోగ సంఘ నేతలు బయట మాట్లాడితే తాను స్పందించనని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉద్యోగులకు సంబంధించి డీఏ జీఓ త్వరలో వస్తుందని ఉద్యోగ సంఘం నేత వెంకట్రామిరెడ్డి ప్రకటించారు. సీపీఎస్ ఇంప్లిమెంట్ తర్వాత జాయిన్ అయిన వాళ్ళకి ఓపిఎస్ వర్తించేలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వచ్చే కాబినెట్ సమావేశంలో ఈ ఉద్యోగులకు ఓపిఎస్ ఇచ్చేలా నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. యూనివర్సిటీ ఉద్యోగులు.. కార్పొరేషన్ ఉద్యోగులకు పదవీవిరమణ వయస్సు 62 ఉండాలని కోరాము.. అన్ని సంఘాలు కలిసి వినతి పత్రం ఇవ్వాలని కాబినెట్ సబ్ కమిటీ కోరిందన్నారు. ఎంప్లాయ్ హెల్త్ కార్డ్ కు సంబంధించి జూన్ 1 నుంచి ప్రభుత్వం నుంచి ఉద్యోగుల నుంచి కంట్రిబ్యూషన్ కట్ అయ్యేలా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రతి అంశానికి సమస్యకి టైం బాండ్ ఉ ంది..అన్ని సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని వెంకట్రామిరెడ్డి స్పష్టం చేశారు. ఏపీలో ఉద్యోగులకు వైసీపీ సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, జీత భత్యాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడం, సీపీఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి హామీలు నెరవేర్చలేదు. దీంతో ఉద్యోగ నేతలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికే మార్చి 9 నుంచి ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమం చేస్తోంది. ఇప్పటికైనా ఉద్యోగులందరూ నిర్లక్ష్యం వహించకుండా ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమంలో పాలుపంచు కోవాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిస్తున్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం విజయవాడలో నిర్వహిస్తున్నామని, అందరూ హాజరు కావాలని కోరారు. ఉద్యోగుల మలిదశ ఉద్యమం ఓర్పుతో సాగుతోందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి చాలా సమయం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉ ద్యమం తీవ్రమైతే తాము బాధ్యులం కాదని అన్నారు. డిమాండ్ల పరిష్కారానికి 47 రోజులుగా నిరసనలు

తెలుపుతున్నామని బొప్పరాజు వివరించారు. రెండుసార్లు మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అయ్యామని, కానీ సమావేశాలతో ఎలాంటి పరిష్కారం లభించలేదని తెలిపారు. ఉద్యమ నేపథ్యంలో, ఈ నెల ఏపీ ఎన్జీవోలు, ట్రేడ్ యూనియన్లతో సమావేశం అవుతున్నట్టు బొప్పరాజు వెల్లడించారు. పీఆర్సీ, డీఏ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, పాత బకాయిలు ఎన్నేళ్లకు ఇస్తారో తెలియడంలేదని బొప్పరాజు వాపోతున్నారు.

# దూకుడు పెంచిన సీబీఐ



కడప, ఏప్రిల్ 28,మాజీ మంత్రి వివేక హత్య కేసులో సీబీఐ దూకుడుగా విచారణ జరుపుతోంది. వివేకకు పీఏగా ఉన్న కృష్ణారెడ్డిని ప్రశ్నిస్తున్నారు సీబీఐ అధికారులు. వివేక హత్య తర్వాత లెటర్, మొబైల్ దాయడంలో ఆయనదే ప్రధాన పాత్ర అని అవినాష్ రెడ్డి ఆరోపిస్తున్నారు. కడప నుంచి పులివెందుల వచ్చిన సీబీఐ అధికారులు వివేక పీఏ కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లారు. ఆ విషయాన్ని గ్రహించిన ఆయన ఇంటి నుంచి బయటకు రాలేదు. తలుపులు కూడా తీయలేదు. ఆయన స్పందన కోసం సీబీఐ అధికారులు చాలా సమయం అక్కడే ఉన్నారు. కాసేపటి తర్వాత కృష్ణారెడ్డే వచ్చి తలుపు తీశారు. లోపలికి వెళ్లిన సీబీఐ అధికారులు ఆయన్ని ప్రశ్నించారు. కృష్ణారెడ్డి ఓ టీవీఛానల్‌తో మాట్లాడుతూ సంచలన కామెంట్స్ చేశారు. వివేకానందరెడ్డి చనిపోయారని సునీత, రాజశేఖర్ రెడ్డికి ఫోన్ చేస్తే... ఏం జరిగింది ఎలా జరిగిందో అని ఆరా తీయకుండా ఓకే అని ఫోన్ పెట్టేశారన్నారు. ఆ రోజు ఉదయం ఐదున్నరకు వివేకా ఇంటికి వెళ్లానని అన్నారు. అక్కడే ఉన్న ముందు గేట్ ఓపెన్ అయి ఉందని... అది గమనించి లోపలికి వెళ్లానని అన్నారు. అప్పటికీ వివేకా లేవలేదని తెలిపారు. పడుకున్నారేమో అని మళ్లీ నేను బయటకు వచ్చేశానని... ఆయన భార్య సౌభాగ్యకు ఫోన్ చేశానని తెలిపారు. నైట్ లేట్‌గా వచ్చారని ఇంకా కాసేపు పడుకోనిలే అన్నారని వివరించారు. ఇంతలో వంట మనిషి వచ్చినట్టు చెప్పారు. కాసేపు వెయిట్ చేసినా ఆయన ఇంకా లేవలేదు. మళ్లీ లేపలేదు ఎందుకని తిడతారని వెనుక నుంచి వెళ్లి పిలిచామన్నారు. అప్పటికే రంగన్న ముందు గేట్ వద్ద పడుకొని ఉన్నారని మా అలికిడి విని లేచారన్నారు. ఆయన బయటకు వెళ్లి పరుగెత్తుకొని వచ్చి సార్ పడిపోయాడని చెప్పాడు. లోపలికి వెళ్లి చూస్తే రక్తంతో నిండిపోయింది. బాత్రూమ్‌లోకి వెళ్లి చూస్తే వివేక పడిపోయి ఉన్నారు. నాడి చూసి చనిపోయినట్టు గుర్తించామన్నారు. బయటకు వచ్చి నర్రెడ్డి రాజేశేఖర్‌కు ఫోన్ చేశామన్నారు. అహా అని చెప్పి ఫోన్ పెట్టేశారని అన్నారు. అలా ఆ ఇంట్లో ఓ చోట ఫోన్ కనిపించదని... దాన్ని జేబులో పెట్టుకున్నానని చెప్పారు కృష్ణారెడ్డి. వీల్ చైర్ వద్ద పేపర్ పడి ఉందన్నారు. ఓపెన్ చేస్తే తెలుగులో ఉందన్నారు. మళ్లీ ఈ విషయాన్ని రాజశేఖర్‌కు చెప్పామన్నారు. ఆ లెటర్‌ను దాచిపెట్టమన్నారని తెలిపారు. పోలీసులతో సమస్య అవుతుందంటే... నేను వచ్చి చెప్పుకుంటాలే అన్నారని వివరించారు. అక్కడి కాసేపటికి అవినాష్ రెడ్డి వచ్చారన్నారు కృష్ణారెడ్డి. వాళ్లకు విషయం చెప్పానన్నారు. ఇంతలో సీఐ వచ్చారని ఆయన వెనుకాలే గంగిరెడ్డి వచ్చారని తెలిపారు. వచ్చీరాగానే సార్ వామ్‌టింగ్ చేసుకున్నారేంటీ అని అన్నాడని తెలిపారు. ఇంతలా రక్తం ఉంటే వాంతులు అంటారేంటీ అని అడిగానని పేర్కొన్నారు. బాత్రూమ్‌లోకి వెళ్లి చూసి రక్తం చింది ఉందేంటీ అని అడిగితే కమోడ్‌కు కొట్టుకొని రక్తం వచ్చి ఉంటుందిలే అని సర్ది చెప్పాడని వివరించారు. పోలీస్ కంప్లైంట్ ఇద్దామంటే వద్దని కూడా చెప్పారన్నారు. ఇంతలో రాజశేఖర్ రెడ్డి ఫోన్ చేస్తే గంగిరెడ్డితో జరిగిన సంభాషణ గురించి చెప్తే... పక్కనే ఉన్న సీఐకి ఫోన్ ఇమ్మని చెప్పారని కృష్ణారెడ్డి తెలిపారు. కొద్ది సేపటికి గంగిరెడ్డి... ఇనాయతుల్లాకు పిలిచి.. నీళ్లు తీసుకురమ్మని చెప్పారు. పని మనిషి లక్ష్మీ వచ్చి ఆ రక్తం తుడుస్తూ కళ్లు తిరుగుతున్నాయని వెళ్లిపోయారన్నారు. తర్వాత మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి రక్తాన్ని తుడిచారన్నారు.తాము జైల్లో ఉన్నప్పుడు సునీత రాజశేఖర్ రెడ్డి వచ్చి చూసి వెళ్లేవాళ్లని చెప్పారు కృష్ణారెడ్డి. గంగిరెడ్డి, తనతో వేర్వేరుగా మాట్లాడేవారన్నారు. తర్వాత ఓసారి ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత నన్ను టార్గెట్ చేశారన్నారు. నా బిడ్డను కూడా టెన్షన్ పెట్టారన్నారు. తర్వాత తానే మాట్లాడి వాళ్ల ఆఫీస్‌కు వెళ్లి మాట్లాడామన్నారు. వెళ్లిన వెంటనే సునీత తీసుకున్నారని తెలిపారు. అక్కడ చాలా ప్రశ్నలు అడిగారన్నారు. ఎవరైనా బెదిరిస్తే చెప్పమన్నారు. రాంసింగ్‌కు సహకరించాలని చెప్పారు. ఓ దశలో సునీత తనపై కోప్పడిందని... అప్పుడు రాజశేఖర్‌రెడ్డి శాంతింప జేశారన్నారు. అప్పుడే ఆయన సహకరించకుంటే నువ్వు జైలుకు వెళ్తావని రాజేశేఖర్ రెడ్డితో సునీత అన్నట్టు చెప్పారు కృష్ణారెడ్డి. టీవీ చానల్స్‌తో చెప్పిన విషయాలన్నీ కృష్ణారెడ్డి సీబీఐ అధికారులుకు చెప్పే అవకాశం ఉంది.

# గేర్ మార్చిన బీజేపీ

రాజమండ్రి, ఏప్రిల్ 28,ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ దూకుడు ప్రదర్శించాలని బీజేపీ నిర్ణయించింది. వచ్చే ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో గేర్ మారుస్తోంది. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంపై పోరుబాటుకు కార్యాచరణను రెడీ చేసింది. అంశాల వారీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్నర్ చేయాలన్నది కమలనాథుల ఆలోచన. నలుగురు నేతలతో కీలక కమిటీని నియమించిన పార్టీ పెద్దలు.. వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించి ప్రత్యేకంగా ఛార్జిషీట్లు తయారు చేయబోతున్నారు. మద్యం, ఇసుక, మట్టి, విద్యుత్ ప్రాజెక్టులు, విద్యుత్ మీటర్లు.. ట్రాన్స్‌ఫార్మర్లు.. ఆర్డీఎస్, భూ ఆక్రమణలు, మైనింగ్, కాంట్రాక్టులు, పోలవరం, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, సెంటు భూమి పథకంలో అక్రమాలు.. వైజాగ్‌లో భూ కబ్జాలు.. రిషికొండలో అక్రమాలు తదితర అంశాలను బీజేపీ ఎంపిక చేసుకుంది. వీటన్నింటిపైనా ఛార్జిషీట్లు తయారు చేయబోతున్నారు బీజేపీ నేతలు. ఉద్యమకార్యాచరణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేందుకు కమలనాథులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఈ సరికొత్త ఉద్యమం కోసం వచ్చే రెండు మూడు రోజుల్లో విజయవాడలో బీజేపీ ముఖ్య నేతలు సమావేశం అవుతున్నారు.వైసీపీపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమైన బీజేపీ ప్రభుత్వంపై ఛార్జిషీట్లు వేయనుంది. ఇందుకోసం 11 మంది బీజేపీ సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేసింది. అలాగే నలుగురు బీజేపీ ముఖ్యులతో ప్రత్యేక కమిటీ రూపొందించింది. కీలక కమిటీలో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఉ న్నారు. అలాగే పురందేశ్వరి, సత్యకుమార్, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. గ్రామం, మండలం, జిల్లా, జోన్, రాష్ట్ర స్థాయిల్లో కూడా బీజేపీ ఛార్జిషీట్ల కమిటీలు వేయనున్నారు. మే 5 నుంచి 15 వరకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఛార్జిషీట్‌లతో వైసీపీ ప్రభుత్వంపై ఫిర్యాదు చేయాలని బీజేపీ నిర్ణయించింది.

# ఏపీలో 2014 కూటమి...?

విజయవాడ, ఏప్రిల్ 28,రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్నది నానుడి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు ఆ నానుడికి అద్దంపట్టేవిగానే ఉన్నాయి. దాదాపు ఐదేళ్ల కిందట మైత్రీ బంధాన్ని తెంచుకున్న బీజేపీ తెలుగుదేశం పార్టీలు మళ్లీ దగ్గరవ్వడానికి ప్రయత్నిస్తున్నాయా? అంటే ఔననే సమాధానమే వస్తోంది. ఏపీలో తెలుగుదేశంతో మైత్రి బీజేపీకి తెలంగాణలో రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందన్నది కమలం పార్టీ భావన. అలాగే ఏపీలో బీజేపీతో మైత్రి అధికార వైసీపీని ఇబ్బందుల్లో నెట్టి విజయాన్ని నల్లేరు మీద బండి నడక చేసుకోవడానికి దోహదపడుతుందని తెలుగుదేశం భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే.. తెలంగాణ బీజేపీ నాయకత్వం ఏపీలో తెలుగుదేశంతో పార్టీ పొత్తు కోరుకుంటోంది. ఇదే విషయాన్ని తెలంగాణ బీజేపీ నాయకత్వం పార్టీ అగ్రనాయకత్వానికి చేరవేసిందని పార్టీ శ్రేణులో అంటున్నాయి.తెలంగాణలో కమలం పార్టీ అధికారం చేపట్టాలంటే తెదేపా సహకారం అవసరం అని బీజేపీ అగ్రనాయకత్వం కూడా గుర్తించిందని చెబుతున్నారు. ఇక అదే సమయంలో ఏపీలో ఇప్పటికే తెలుగుదేశం, జనసేనల మధ్య అప్రకటిత పొత్తు కొనసాగుతోంది. అదే సమయంలో బీజేపీ, జనసేనల మధ్య అధికారికంగా మైత్రి ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా తెలుగుదేశంతో కలవడం ఉభయతారకంగా ఉంటుందన్న అభిప్రాయం కమలం అగ్రనాయకత్వంలో కలిగిందని అంటున్నారు. ఆ కారణంగానే ఏపీలో హటాత్తుగా వైసీపీపై బీజేపీ దూరాన్ని పాటిస్తోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.ఇంత కాలం.. వైసీపీ ఉ అంటే ఉ, ఉహూ అంటే ఉహూ అన్నట్లుగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం వ్యవహరించినా ఆ పార్టీ అధిష్ఠానం చూసీ చూడనట్లు వదిలేసింది. అయితే ఇటీవలి కాలంలో అటు బీజేపీ అగ్రనాయకత్వంలోనూ, ఇటు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంలోనూ చెప్పుకోదగ్గ మార్పు కనిపించింది. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, విధానాలపై అటు బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులూ కూడా ఘాటు విమర్శలతో చెలరేగిపోతున్నారు. సరిగ్గా అదే సమయంలో తెలుగుదేశం కూడా.. ఇటీవలి కాలంలో బీజేపీ విధానాలకు సంబంధించి ఎటువంటి విమర్శలూ చేయలేదు. జాతీయ స్థాయిలో బీజేపీయేతర కూటమి ఏర్పాట్ల విషయంలోనూ జోక్యం చేసుకోలేదు.తాజాగా ఒక జాతీయ టీవీ చానెల్ నిర్వహించిన సదస్సులో తెలుగుదేశం అధినేత చంద్రబాబు బీజేపీ మోడల్ అభివృద్ధికి, ప్రధాని మోడీ విజన్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించేశారు. పనిలో పనిగా గతంలో ఎన్డీయే కూటమి నుంచి బయటకు రావడానికీ, బీజేపీతో తెగతెంపులు చేసుకోవడానికి విభేదాలు కారణం కాదనీ, సెంటిమెంటుగా మారిన ప్రత్యేక హోదా అంశమేననీ కుండ బద్దలు కొట్టేశారు. దీంతో ఇరు పార్టీల మధ్యా సఖ్యతకు అధికారిక ప్రకటనే తరువాయి అంటూ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే రాష్ట్రంలో జనసేన, బీజేపీలు తెలుగుదేశం పార్టీతో కలవడం అన్న ఊహే జగన్ సర్కార్ కాళ్ల కింద భూమిని కదిలించేస్తోంది.అందుకే గతంలో హస్తినలో ఒక కార్యక్రమంలో మోడీ స్వయంగా చంద్రబాబును పలకరించి కొద్ది సేపు ప్రత్యేకంగా మాట్లాడిన సందర్భంలో ఉలిక్కిపడింది. ప్రభుత్వ ముఖ్య సలహాదారు, సకల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్న సజ్జల రామకృష్ణా రెడ్డి భుజాలు తడుముకున్నారు. మొత్తంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయన్నఅభిప్రాయమే వ్యక్తమౌతోంది. ఈ మార్పు కచ్చితంగా అధికార వైసీపీకి ప్రమాద ఘంటికలు మోగిస్తోందని అంటున్నారు.

# బీసీల పట్ల వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ: తులసి రెడ్డి

కడప ఏప్రిల్ 28 బీసీల పట్ల వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ మాత్రమే అని.. బీసీల నిజ నేస్తం కాంగ్రెస్ ఒక్కటే అని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 1970 లోనే విద్యా, ఉద్యోగాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 25 శాతం రిజర్వషన్లు కల్పించిందని తెలిపారు. 1993లోనే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. అలాగే 2008లో కాంగ్రెస్ పార్టీ బీసీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ పథకాలను ప్రారంభించిందన్నారు. 1994లోనే కాంగ్రెస్ పార్టీ సచివాలయంలో బీసీ డిపార్ట్‌మెంట్‌ను ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ 4 బీసీ కమిషన్లు, బీసీ హాస్టళ్లు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించిందని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ, టీడీపీలు బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని తులసిరెడ్డి హితవుపలికారు.

# టీడీపీ సర్పంచ్ కు వైకాపా నేత కౌంటర్

ఏలూరు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం పెద్ద పాలపర్రు గ్రామం లో, టిడిపి నాయకులు గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్, వైసీపీ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో వైకాపా నేత గంట సంధ్య, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తీసుకువచ్చిన నిధుల గురించి మీకు తెలియదా నియోజకవర్గ నాలుగు మండలాల్లో ప్రత్యేక బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు, ఇది మీకు కనిపించటం లేదా అని ఆమె ప్రశ్నించారు, నిధులు గురించి ఆవిడ వివరించారు, ఎలిమెంటరీ స్కూల్ కి 10 లక్షల 65 వేల రూపాయలు, సిమెంట్ రోడ్డు కి 18 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 78 లక్షలు, మండల పరిషత్తు ద్వారా రోడ్డుకు రెండు లక్షల రూపాయలు, జగనన్న లే అవుట్ కాలనీకి పైపులైన్ కలెక్షన్ కి నాలుగు లక్షలు , గ్రామ సచివాలయానికి 40 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి 21 లక్షలు, హెల్త్ సెంటర్ కి 18 లక్షలు, జగనన్న ఇంటి స్థలాలు నిరుపేదలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఒక కోటి 1,46 వేల రూపాయలు ఖర్చుపెట్టి మూడు ఎకరాల 65 సెంట్లు భూమిని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించి అర్హులైన నిరుపేదలకు సెంటున్నర చొప్పున 135 మందికి లబ్ధిదారులకు కేటాయించి ఇవ్వడం జరిగినది, సొంత స్థలం ఉన్న వారికి 79 మందికి ఇంటిలోనుగా , 1,80,000 రూపాయలు, ఒక్కొక్క కుటుంబానికి మంజూరు చేయడమైనది పెదపాలపురం గ్రామము నుండి చిన్న ప్రత్తిపాడు వరకు 25 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి తారు రోడ్డు వేయించాను అన్నారు, మూడు సంవత్సరాల్లో 75 మంది కొత్తవారికి పెన్షన్లు ఇచ్చినాము, డ్వాక్రా ఆసరా486 మందికి 78 లక్షల రూపాయలు ఇచ్చినాము, ఎస్సీ స్మశాన వాటిక జి.ఎస్.పి పెట్టి ఐదు లక్షల రోడ్డు గ్రాండ్ ఇచ్చాము 2019 సంవత్సరం నుండి 2022 వరకు పెదపాలపర్రు గ్రామ అభివృద్ధికి వివిధ రకాలుగా సంక్షేమ పథకాల కింద మొత్తం 8 కోట్లు రూపాయలు నిధులు ఇచ్చామని ఈ విషయాలు ఆ గ్రామ సర్పంచికి తెలియదా ఇకనైనా విషయాలను తెలుసుకుని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆమె హెచ్చరించారు వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన నవరత్నాల్లో 98% అభివృద్ధి సాధించాం విమర్శించే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని మీడియా ముఖంగా తెలియజేశారు

# వరుస సినిమాలతో జనసేనాని బిజీ బిజీ

విజయవాడ, ఏప్రిల్ 28, పవన్ కల్యాణ్.. ఏపీ రాజకీయాలు ఆయన చుట్టూ తిరగని రోజు లేదు. అధికార పార్టీ అయినా.. ప్రతిపక్షమైనా? ఆయన కలుస్తానంటే కాదనే వాళ్లు లేరు. ఆయన అవునంటే ఏం జరిగిందో? కాదంటే ఏం జరిగిందో.. ఏపీలో అందరి కన్నా టీడీపీకి బాగా తెలుసు. 2014లో కలిసి పోటీ చేశారు. ఏపీలో అధికారంలోకొచ్చారు. అదే టీడీపీ 2019లో కాదని వదిలేసింది. అధికారం కూడా ఆ పార్టీని వదిలేసింది. అందుకే రాబోయే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబు అంత ప్రియారిటీ ఇస్తున్నారు. ఏపీ రాజకీయాల్లో ఆయనకు ప్రియారిటీ ఎక్కువగానే ఉంది? ఏపీలో ప్రధాన పార్టీల గెలుపు ఓటముల్ని తారుమారు చెయ్యగల ప్రభావం ఉంది.. జనసేన కార్యకర్తలు ఊహిస్తున్నట్టు అన్నీ కలిసొస్తే అధికారంలోకి రావచ్చన్న ఆశా? ఉంది. మరి అందుకు తగ్గ యాక్షన్ ప్లాన్ ఉందా..? అన్నదే ఇప్పుడు ప్రశ్న.ఏపీలోని ప్రధాన పార్టీలు అన్ని ఇప్పటికే ఎలక్షన్ మూడ్‌లోకి వచ్చేస్తున్నాయి. అధికారంలో ఉన్న వైసీపీ ఫుల్ జోష్‌లో ఉంది. గడప గడపకు కార్యక్రమాలు, ఇంటింటికీ స్టికర్లు, సభలు, సమావేశాలతో హోరెత్తిస్తోంది. ఛాన్సొచ్చినప్పుడల్లా సీఎం జగన్.. ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. ఏపీ ప్రజలకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చెయ్యని రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామంటూ గణాంకాలతో సహా చెబుతున్నారు. పార్టీ నేతలతో రివ్యూ మీటింగ్లు, నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు? మొత్తంగా గ్రాస్ రూట్ నుంచే ఎన్నికల కోసం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టి చాలా రోజులయ్యింది. నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యే విషయంలో వెనకబడ్డ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలకు ఇప్పటికే జగన్ గట్టి వార్నింగ్‌లు కూడా ఇచ్చేశారు. చంద్రబాబు ప్రాతినిధ్యంవహిస్తున్న కుప్పంతో సహా 'వై నాట్ 175' అంటూ పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేసేశారు.ప్రతిపక్షం టీడీపీ గురించి స్పెషల్‌గా చర్చించక్కర్లేదు. చంద్రబాబు సభలతో అధికార పార్టీపై విరుచుకుపడుతుంటే.. కొడుకు లోకేష్ ఇప్పటికే 1000 కిలోమీటర్లకుపైగా పాదయాత్ర పూర్తి చేసి ఆన్ ద వేలో ఉన్నారు.



కొద్ది రోజుల క్రితం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం పుణ్యమా అని చాలా రోజుల తర్వాత ఏదో ఒక రూపంలో సక్సెక్ అన్న మాట విన్న టీడీపీ ఇప్పుడు మరింత జోష్‌లో ముందుకెళ్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌తో.. 'వై నాట్ పులివెందుల' అంటూ వైసీపీ నినాదానికి కౌంటర్ ఇస్తోంది టీడీపీ.ప్రస్తుతానికి ఏపీలో బీజేపీ ఎంత మేర ప్రభావం చూపుతుందో ఆ పార్టీ లీడర్లతో సహా అందరికీ ఓ అంచనా ఉన్నప్పటికీ.. ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి సై అంటూ కార్యాచరణ కూడా ప్రకటించింది. కిరణ్ కుమార్ కి కాషాయ కండువా కప్పి ఎన్నికల కోసం ఏపీలో చేరికలను షురూ చేస్తున్నట్టు బీజేపీ హింట్ ఇచ్చేసింది. టీడీపీ, వైసీపీ రెండూ దొందూ దొందే అంటూ బీజేపీ నేతలు ఆ పార్టీలకు సమదూరం పాటిస్తూ దూసుకుపోతున్నాయి. ఏపీలో రాజకీయ ప్రత్యామ్నాయం తామేనని ధీమాగా చెబుతున్నారు ఆ పార్టీ నేతలు.ఆ రకంగా.. ప్రధాన పార్టీలు ఎవరి స్టైల్లో వాళ్లు వచ్చే ఎన్నికల కోసం వార్ మొదలుపెట్టేశాయి. మరి ఏపీలో ఎలాగైనా అధికారంలోకి రావాలని 9 ఏళ్ల నుంచి పోరాడుతున్న పవన్ కల్యాణ్ ఎక్కడున్నారు? ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఫుల్ టైం పాలిటిక్స్‌కి టైం స్పెండ్ చేస్తున్నారా..? ఈ విషయం అందరి కన్నా ఆయన అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు బాగా తెలుసు. ఒకప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పి ఫుల్ టైం పొలిటీషన్‌గా స్థిరపడిపోతానని ప్రకటించినప్పటికీ.. తర్వాత తర్వాత అనేక కారణాల వల్ల మళ్లీ సినిమాలు కూడా చెయ్యడం మొదలెట్టారు. సిల్వర్ స్క్రీన్‌పై సక్సెస్‌ను ఎంజాయ్ చేశారు. చేస్తున్నారు కూడా.. మరి పాలిటిక్స్‌లో ఎప్పుడొస్తుంది ఆ సక్సెస్. ఇంకా ఎన్నికలకు గట్టిగా ఏడాది కూడా లేదు. మరి ఏమిటి ఆయన ప్లాన్ అన్నది అర్థంకావడం లేదు.చేతులో చూస్తే ఇంకా నాలుగు సినిమాలున్నాయి. అన్నీ షూటింగ్ దశలోనే ఉన్నాయి. అందులో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ రిలీజ్‌కి ముహూర్తం పెట్టేసినా.. ఇంకా క్రిష్ దర్శకత్వంలోని హరిహర వీరమల్లు, సముద్రఖని డైరక్షన్లో వినోదాయ సిత్తం, సుజిత్ దర్శకత్వంలో ఓజీ ఇలా మొత్తం 3 సినిమాలున్నాయి. క్షణం తీరిక లేకుండా వాటిని శరవేగంగా పూర్తి చేయడంలో పవన్ బిజీ బీజీగా ఉన్నారంటూ ఆయన ఫ్యాన్ పేజెస్‌లో రకరకాల షెడ్యూల్స్ వైరల్ అవుతున్నాయి. ఒక్క నిమిషం కూడా వేస్ట్ చెయ్యకుండా షెడ్యూల్ మీద షెడ్యూల్ పెట్టుకొని వాటిని ఫినిష్ చేసే పనిలో ఉన్నారని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఉన్న సినిమాలు త్వరగా పూర్తి చెయ్యాలన్న ఆయన కమిట్మెంట్‌ను ఎవ్వరూ కాదనరు. అలా చెయ్యాలి కూడా. అభిమానులు కోరుకునేది అదే. కానీ మరి ఆయన్ను నమ్ముకున్న పార్టీ కార్యకర్తల పరిస్థితేంటి..? మిగిలిన పార్టీలన్నీ ఓట్లు కోసం వేట మొదలెట్టేసినా పవన్ కల్యాణ్ ఇంకా మేకప్- ప్యాకప్ అంటూ కెమెరా చుట్టూ తిరుగుతుంటే ఎలా..?ఆయన ఫైట్ మొదలుపెడితే.. ఆన్ స్క్రీన్ అయినా.. ఆఫ్ స్క్రీన్ అయినా సూపర్ హిట్టే? అది ఇప్పటం కావచ్చు.. అమరావతిపై కావచ్చు.. ఇసుక మాఫియా పేరుతో ఫైట్ కావచ్చు?. వారాహి వెహికల్ విషయంలో ప్రత్యర్థులు పంచ?లు వేసినప్పుడు కావచ్చు. కానీ సమస్యల్లా? ఆయన ప్రత్యర్థులు ఎగతాళి చేసినట్టు? అప్పుడప్పుడు కనిపించి వెళ్లిపోతూ ఉండటమే ఏపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయ నాయకులు కాంట్రాక్టులు చేస్తే తప్పులేనప్పుడు.. ఓ యాక్టర్‌గా తాను సినిమాలు చెయ్యడం ఎలా తప్పవుతుందని పవన్ గతంలోనే చెప్పారు. పవన్ వెర్షన్ ముమ్మాటికీ రైటే కావచ్చు.

## వైఎస్ ఫ్యామిలీ రాజకీయాల్లో... చీలిక

విజయవాడ, ఏప్రిల్ 28, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా పవర్ ఫుల్ ఫ్యామిలీల్లో ఒకటి యెదుగూరి సందింటి కుటుంబం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కుటుంబం అంతా ఏకతాటిపైన ఉండేది.కానీ ఆయన మరణం తర్వాత పరిస్థితి మారిపోయింది. కుటుంబంలో ఆధిపత్య పోరాటం క్రమంగా పెరిగి పెద్దదయింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య తో మరితం జఠిలం అయింది. వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిత్వంపై అవినాష్ రెడ్డి వర్గం నిందలు వేస్తూంటే... వాటిని షర్మిల ఖండించడం..సునీతకు అండగా నిలవడం సంచలనంగా మారింది. దీంతో వైఎస్ ఫ్యామిలీ రెండుగా విడిపోయిందని.. వచ్చే ఎన్నికల్లో ఓ వర్గం ఏదైనా పార్టీ తరపున బరిలో నిలిస్తే రాజకీయంగా ఎన్నో మార్పులు వస్తాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. వైఎస్ జగన్ సోదరి షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. ఆయన తల్లి విజయలక్ష్మి వైఎస్ఆర్‌సీపీ గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. జగన్‌తో ఎలాంటి కార్యక్రమాల్లోనూ కనిపించడం లేదు. షర్మిల పార్టీకి అండగా ఉంటానని ప్లీనరీలోనే కన్నీటితో ప్రకటించారు. ఇప్పుడు తెలంగాణలో షర్మిలకు అవసరం అయినప్పుడల్లా రోడ్డు మీదకు వస్తున్నారు. కానీ షర్మిలకు సీఎం జగన్ వైపు నుంచి ఎలాంటి మద్దతూ రావడం లేదు. ఇద్దరి మధ్య గ్యాప్ ఉందని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. రాఖీ పండుగకు కూడా వారు కలుసుకోవడం లేదు. వైఎస్ సునీతతో పాటు షర్మిల కూడా జగన్ కు దూరమయ్యారు. అంటే కుటుంబంలోని సగం మంది జగన్ కు దూరమయ్యారన్న చర్చ జరుగుతోంది. భార్య భారతి తరపు బంధువులు మాత్రమే జగన్ వైపు ఉన్నారంటున్నారు. సోదరి షర్మిల జగన్ పై కోపంతో తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఆయనపై కోపం ఉంటే.. ఏపీలో పార్టీ పెట్టుకోవాలి కానీ తెలంగాణలో ఎందుకని చాలా మంది ప్రశ్నించారు కూడా. కారణం ఏదైనా ఏపీలో రాజకీయం చేయడానికి షర్మిల సిద్ధంగా లేరు. తన బతుకు అంతా ఇక తెలంగాణనేనని ఆమె ప్రకటించారు. అయితే వంద శాతం దీన్ని కొట్టి వేయలేమని.. గతంలో బ్రదర్ అనిల్ కుమార్ సమావేశాలు క్లారిటీ ఇచ్చారు. జగన్ పై అసంతృప్తితో ఆయన పలు సమావేశాలు నిర్వహించారు. సొంత పార్టీ పెడతారన్న ప్రచారం కూడా జరిగింది. తర్వాత ఆయన సైలెంట్ అయ్యారు. మరో వైపు వివేకానందరెడ్డి హత్య తర్వాత వైఎస్ ఫ్యామిలీలో చీలిక స్పష్టంగా కనిపిస్తోంది. వైఎస్ సునీత టీడీపీ తరఫున పార్లమెంట్ బరిలో నిలుస్తారని పోస్టర్లు కూడా వెలిశాయి. అయితే ఆమె న్యాయం కోసం చేస్తున్నపోరాటంపై రాజకీయ ముద్ర వేయడానికి కుట్ర పన్నారని టీడీపీ నేతేలు ఆరోపిస్తున్నారు. టీడీపీతో సునీత రాజకీయంగా ఎలాంటి చర్చలు జరపలేదంటున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పడం కష్టమన్న అభిప్రాయం కడపలో జోరుగా సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో వైఎస్ ఫ్యామిలీ వర్సెస్ వైఎస్ ఫ్యామిలీ అన్నట్లుగా పోరు ఉండవచ్చని వైసీపీ నేతలు కూడా గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బలమైన అభ్యర్థుల కోసం వైసీపీ నేతలు వెదుకుతున్నట్లుగా చెబుతున్నారు. కడప వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో అవినాష్ రెడ్డికి బదులుగా ఇతరులను బరిలోకి దింపుతారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఆ ఇతరులు బయట వ్యక్తులు కాదని.. వైఎస్ కుటుంబం లోని వారేనని అంటున్నారు. తల్లిని విజయలక్ష్మిని ఒప్పించి ఎంపీ సీటులో నిలబెడతారని.. లేదు జగన్ సతీమణి భారతి నిలబెడతారని కొందరు ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని ఇతర పేర్లూ ప్రచారంలోకి వస్తున్నాయి. మొత్తంగా వైఎస్ వివేకానందరెడ్డి కేసు.. వైఎస్ ఫ్యామిలీలో చీలికలకు కారణం అవుతోంది. రాజకీయంగాను పెను?ర్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సచివాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ అంజనీ కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 28 ఈనెల 30 వ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం భవనంలో భద్రతా ఏర్పాట్లను డీజీపీ అంజనీ కుమార్, సీనియర్ పోలీస్ అధికారులతో కలసి నేడు పరిశీలించారు. టీ.ఎస్.ఎస్.పి అడిషనల్ డీజీ స్వాతి లక్రా, లా అండ్ ఆర్డర్ విభాగం ఏడీజీ సంజయ్ జైన్, నగర పోలీస్ కమిషనర్ సి.వీ.ఆనంద్, అడిషనల్ సీపీ సుధీర్ బాబు, టఫ్సీర్ అహ్మద్ తదితర అధికారులతో కలసి నూతన సచివాలయం ప్రాంగణంలో మొత్తం తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రారంభోత్సవం, అనంతరం నిర్వహించే సభ, వీవీఐపీ ల ప్రవేశం, పార్కింగ్ ఏర్పాట్లు, సచివాలయంలోకి సిబ్బంది, అధికారుల ప్రవేశ మార్గంలో బందోబస్తు, తదితర ఏర్పాట్లను అంజనీ కుమార్ అధికారులతో కలసి సమీక్షించారు.

# అవినాష్ అరెస్ట్ పై బెట్టింగ్

కడప, ఏప్రిల్ 28, కోళ్ల పందేలు, క్రికెట్ పై బెట్టింగ్ ల గూర్చి విన్నాం. ఫలానా పార్టీ లేదా ఫలానా అభ్యర్థి గెలుపోటములకు సంబంధించి బెట్టింగ్లు కట్టడం మామూలే కానీ తెలుగునాట ఓ వింత బెట్టింగ్ లు ప్రారంభమయ్యాయి. అవి కూడా లక్షల్లో బెట్టింగ్ లు జరుగుతున్నట్టు వార్తలు అందుతున్నాయి. అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తారన్న వార్తల నేపథ్యంలో ముఖ్యమంత్రి స్వత ఇలాఖా కడపలో బెట్టింగులు జోరందుకున్నాయి..కొందరు ఆయనను అరెస్ట్ చేస్తారని కొందరు, చేయరంటూ మరికొందరు పందేలు కాస్తున్నారు.. సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంతో పాటు అవినాష్ రెడ్డి నివాసముండే పులివెందులలో కూడా బెట్టింగులు జరుగుతున్నట్లు తెలుస్తోంది..వేల రూపాయల నుంచి లక్షల రూపాయల మధ్య బెట్టింగ్?లు నడుస్తున్నట్లు సమాచారం.. వివేకా హత్య కేసుకు సంబంధించి ఇప్పటికే సీబీఐ అధికారులు అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డి, అతని అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్ట్ చేశారు. మరో వైపు అరెస్ట్ చేయవద్దని కావాలంటే కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసుకోవచ్చునని అవినాష్ రెడ్డి తరపు లాయర్ నిరంజన్ రెడ్డి న్యాయమూర్తిని కోరారు. సుప్రీం కోర్టు గతం లో ఇలాంటి ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఇలంటి ఆదేశాలు ఇస్తే మేము తప్పకుండా పాటిస్తామన్నారు. అవినాష్ పై ఎలాంటి కేసులు లేవని ఆయన తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ నిందితుడిగా పేర్కొనలేదని అవినాష్ పేరు పెట్టలేదని ఆయన తరలు లాయర్ వాదించారు. దస్తగిరికి కుట్రపూరితంగా బెయిల్ ఇచ్చారని.. నేరంలో ప్రత్యక్షంగా పాల్గొన్న నేరగాడికి బెయిల్ ఇవ్వడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. దస్తగిరి స్టేట్ మెంట్ పరస్పర విరుద్ధంగా ఉందన్నారు.ఐదు రోజుల తర్వాత ఇచ్చిన 160 స్టేట్మెంట్‌లో గుర్తు చేసుకుని చెబుతున్నానని అవినాష్, భాస్కర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, శివ శంకర రెడ్డి పేర్లు చెప్పాడు. ఇందులోనే ఈ వ్యవహారం అంతా అవినాష్ చూసుకుంటాడు.. మిగతా డబులు కూడా ఇస్తారని చెప్పాడు. దస్తగిరి బెయిల్ పిటిషన్ సీబీఐ ఎక్కడా అపోజ్ చేయలేదు. దస్తగిరిని ముందుగానే ప్లాన్ చేసి సీబీఐ అవినాష్ రెడ్డి పేరు చెప్పేలా చేసింది. సీబీఐ చెప్పిన వాటికి దస్తగిరి అంగీకరించి అప్రూవర్‌గా మారాడు. దస్తగిరి బెయిల్‌లో మెరిట్స్ పరిగణలోకి తీసుకోలేదు. మర్డర్ కేసు ప్రత్యేక్షంగా పాల్గొన్న నిందితుడికి బెయిల్ మంజూరు చేయడం నేను ఎక్కడా చూడలేదు. ఇప్పటి వరకూ వివేకా హత్య కేసులో సీబీఐ రెండు ఛార్జ్ షీట్లు వేసింది. రెండు ఛార్జ్ షీట్లలో కానీ రిమాండ్ రిపోర్టులో కానీ ఎక్కడ అవినాష్ పేరు గానీ భాస్కర్ రెడ్డి పేరు కానీ ప్రస్తావించలేదు' అని అవినాష్ తరఫు లాయర్ కోర్టుకు వివరించారు.వివేకా హత్య కేసులో సాక్షుల్ని ప్రభావితం చేస్తున్నారని సునీత తరపు లాయర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిని క్లీన్ చేసిన మహిళ స్టేట్ మెంట్ విషయంలో ఇప్పటికే ఆమెను ప్రభావితం చేశారన్నారు. అవినాష్ పై ఎలాంటి కేసులు లేవని అబద్ధం చెప్పారని.. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం నాలుగు క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. సాక్షుల్ని ప్రభావితం చేయడంలో అవినాష్ కీలకంగా వ్యవహరిస్తున్నారని.. రాష్ట్ర ప్రభుత్వంనియమించిన సిట్ ను ఆయన ప్రభావితం చేశారన్నారు. సీఐ శంకరయ్యను కూడా ప్రభావితం చేసి.. స్టేట్ మెంట్ ఇచ్చేవిషయంలో వనక్కి తగ్గేలా చేసి.. ఆయనకు పోస్టింగ్ ఇచ్చారని సునీత తరలు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# అడ్డగోలుగా... కిడ్నీల అమ్మకం


విశాఖపట్టణం, ఏప్రిల్ 28, విశాఖ తీరంలో కిడ్నీ రాకెట్ వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవాళ్లను టార్గెట్ చేసిన గ్యాంగ్.. డబ్బు ఆశచూపి అమాయకుల కిడ్నీ తీసుకుని మోసం చేస్తోంది. బాధితుడి ఫిర్యాదుతో ఈ గ్యాంగ్ అరాచకాలు బయటపడ్డాయి. పెందుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుత్రి ఈ దారుణమైన కిడ్నీరాకెట్ దందాకి తెరతీసింది. పేదజనం అవయవాలను కాజేస్తోన్న ఓ ముఠా చేతిలో వినయ్‌కుమార్ అనే యువకుడు బలయ్యాడు. ఇప్పుడు ప్రాణాపాయ స్థితిలో మంచానికి పరిమితమయ్యాడు. అయితే ఒక్కరో ఇద్దరో కాదు ఏకంగా ఏడుగురు బాధితుల నుంచి కేటుగాళ్లు కిడ్నీలు తీసేసుకున్నట్లు తెలిసింది. మధురవాడ వాంబే కాలనీకి చెందిన క్యాబ్ డ్రైవర్ వినయ్‌కుమార్‌తో స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ ఉద్యోగి కామరాజుతో కొంత కాలంగా పరిచయం ఉంది. వినయ్ తన ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేవని తన బాధను చెప్పుకున్నాడు. ఇదే అదునుగా భావించిన కామరాజు.. కిడ్నీ అమ్మితే రూ.ఎనిమిదిన్నర లక్షలు వస్తాయని వినయ్‌కు చెప్పి నమ్మేలా చేశాడు.ఈ విషయం వినయ్ తల్లిదండ్రులకు తెలియడంతో అతడిన మందలించి.. ఇక్కడ ఉండొద్దని హైదరాబాద్ పంపించారు. తర్వాత కూడా కామరాజు తనకు ఫోన్ చేసి బెదిరించినట్లు బాధితుడు వినయ్ తెలిపారు. కిడ్నీ ఇస్తానని మోసం చేశావని.. తల్లిదండ్రులను రోడ్డుకు ఈడుస్తానని బెదిరించాడని.. కామరాజు ఒత్తిడితో హైదరాబాద్ నుంచి వచ్చినట్లు వినయ్ చెప్పాడు. ఆ వెంటనే తనను రైల్వే న్యూ కాలనీ దగ్గర నుంచి పెందుర్తికి తీసుకువెళ్లాడని వినయ్ వివరించాడు. పెందుర్తి దగ్గర ఉన్న తిరుమల ఆస్పత్రిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి.. కిడ్నీ తీసేసినట్లు చెప్పాడు. తాను ఇంటికి వచ్చాక రూ.ఐదు లక్షలు ఇచ్చారని వీడియో తీయించి.. తన తండ్రికి మాత్రం రూ.2లక్షల 50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. కామరాజు మిగిలిన డబ్బులు తీసుకెళ్లాడని.. రూ.8 లక్షలు ఇస్తామని.. రూ.2 లక్షల 50 వేలు మాత్రమే ఇచ్చినట్లు వినయ్ తెలిపాడు. తాను ఇప్పుడు నడవలేకపోతున్నట్లు బాధితుడు వినయ్ చెప్పాడు. కిడ్నీ ఇస్తే ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడొచ్చని భావించానని.. కానీ నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు వినయ్‌కుమార్ పీఎంపాలెం స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పీఎం పాలెం పోలీసులు.. ఈ కేసును పెందుర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.బాధితుడి ఫిర్యాదుతో ఈ పెందుర్తి కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో కొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విచారణ కోసం పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. డీసీపీ విద్యాసాగర్ నాయుడు పెందుర్తిలోని తిరుమల ప్రైవేట్ ఆస్పత్రికి చేరుకున్నారు. తిరుమల ఆస్పత్రి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. అశాస్త్రీయంగా కిడ్నీ తొలగించడంతో బాధితుడు వినయ్ కుమార్ మంచం పట్టినట్లు విచారణలో వెల్లడైంది. 8.5 లక్షలకు బ్రోకర్లు కామరాజు, శ్రీను డీల్ కుదుర్చుకున్నారు. పెందుర్తి తిరుమల ఆసుపత్రిలో అపరేషన్ చేయించారు. కిడ్నీ మార్పిడి యూనిట్ లేకుండా సర్జరీ చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అర్థోపెడిక్ సర్జన్ పరమేశ్వరరావు కు కిడ్నీ ఆపరేషన్ చేసే అర్హత కోణంలో విచారణ చేపట్టారు. బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. పేదరికం అడ్డు పెట్టుకుని కేటుగాళ్లు అవయవ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. పెందుర్తి తిరుమల ఆసుపత్రి కేంద్రంగా దందా జరుగుతోందని.. ఆసుపత్రి మూసివేసి తిరుమల ఆసుపత్రి యాజమాన్యం పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న మధ్యవర్తులు శ్రీను, కామరాజు, ఎలినా,కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## అనంతపురం జిల్లా వైసీపీలో రెండు వర్గాల మధ్య వర్గపోరు

అనంతపురం ఏప్రిల్ 28 జిల్లాలోని శింగనమల వైసీపీలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన వర్గపోరు ఉద్రిక్తతకు దారి తీసింది. అధికార పార్టీ సభ్యులు పరస్పరం ఘర్షణకు దిగారు. ఉపాధి పనుల విషయంలో ఈ గొడవ చోటుచేసుకుంది. శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం దంతలపల్లిలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, బోగాతి నారాయణరెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఉపాధి పనుల విషయంలో దంతలపల్లి వైసీపీలోని రెండు వర్గాలు వాగ్వాదానికి దిగారు. ఈ ఘర్షణలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరుడు బాల వెంకటరెడ్డి, బోగాతి నారాయణరెడ్డి వర్గీయుడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ఘర్షణపై ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. విషయం తెలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యల్లనూరు మండలంలో కొంతమంది నాయకుల స్వార్థ ప్రయోజనాలు కోసం గ్రామాల్లో కక్షలు రేపుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆటవిక రాజ్యం నడుస్తుందని... పుట్లూరు,యల్లనూరు మండలాలతో సంబంధాలు ఉన్నప్పటికీ జోక్యం చేసుకోవడం లేదని విమర్శించారు. అయినప్పటికీ వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని... రాజకీయాలు శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో నియంతల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, వావిలాల గోపాలకృష్ణయ్య

-నేడు ఆయన వర్ధంతి



వావిలాల గోపాలకృష్ణయ్య 17 సెప్టెంబరు 1906 తేదిన గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి అనే గ్రామంలో పేరిందేవి, నరసింహం దంపతులకు జన్మించారు. చదువుకునే రోజుల్లోనే స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. యువకుడిగా ఉన్నప్పుడే స్వరాజ్య భిక్ష పేరుతో ఇంటింటికి తిరిగి జొన్నలు సేకరించి కార్యకర్తలకు భోజనం ఏర్పాటు చేసేవారు. తర్వాత బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టుబడిన వావిలాల ఎనిమిదేళు జైలుశిక్ష అనుభవించారు. ఆ తర్వాత వావిలాల కొన్నాళ్లు ఆంధ్రపత్రికకు ఉప సంపాదకుడిగా పనిచేశారు. 1925లో సత్తెనపల్లిలో శారదా గ్రంథాలయాన్ని స్థాపించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మళ్లీ అరెస్టయ్యారు. ఆ తర్వాత 1946, 1947 ప్రాంతాల్లో రహస్య జీవితం కూడా గడిపారు. స్వాతంత్ర్యం వచ్చాక.. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల వైపు మొగ్గు చూపిన వావిలాల, 1952-72 సంవత్సరాల మధ్య నాలుగు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. స్వతంత్ర అభ్యర్థిగానూ ఆయన పోటీ చేసి గెలిచారు. గుంటూరు జిల్లాలో నందిగొండ ప్రాజెక్టు ఉద్యమంలో వావిలాల చాలా పెద్ద పాత్ర పోషించారు. 1968లో ప్రపంచ శాంతి సదస్సులో భాగంగా భారత దేశ ప్రతినిధిగా వావిలాల రష్యా దేశంలో కూడా పర్యటించారు. అలాగే తెలుగు భాషా పరిరక్షణ కోసం కూడా వావిలాల తిరుగులేని పోరాటం చేశారు. విద్యకు మాతృభాష, పాలనకు ప్రజల భాష, శిశువుకు తల్లిపాల వంటిదని ఆయన అనేవారు. 1976-78 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార భాషా సంఘం అధ్యక్షునిగా ఉన్నప్పుడు వావిలాల ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. మాతృభాషలో బోధనకు పెద్దపీట వేశారు. తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టాలని వావిలాల చట్టసభ వేదికగా పోరాటం కూడా చేశారు.ఎప్పుడూ ఖద్దరు మాత్రమే ధరించే వావిలాలను ఆయన అభిమానులు ఆంధ్రా గాంధీ అని పిలుచుకొనేవారు. 1979లో వావిలాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' బిరుదుతో సత్కరించింది.రచయితగా కూడా వావిలాల ఎంతగానో పేరుగాంచారు. మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి?, విశాలాంధ్రం, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం లాంటి అమూల్యమైన రచనలతో వావిలాల రాష్ట్ర రాజకీయ చరిత్రను రికార్డు చేశారు. 1990లో సంపూర్ణ మద్య నిషేధ రాష్ట్ర స్థాయి కమిటీ అధ్యక్షునిగా వ్యవహరించారు. గ్రామాలకు కాలినడకన వెళ్లి మరీ మద్యపానం వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరించేవారు.కేంద్ర ప్రభుత్వం 1992లో వావిలాల వారికి 'పద్మ భూషణ్' పురస్కారాన్ని అందజేసింది. తన జీవితకాలంలో ఎప్పుడూ వావివాల వారు రైలు ప్రయాణం చేసేటప్పుడు మొదటి క్లాసులో ప్రయాణించేవారు కాదట. సాధారణ ప్రయాణికులతో కలిసి సెకండ్ క్లాసులోనే ప్రయాణించేవారు.29 ఏప్రిల్ 2003 తేదిన వావిలాల 96 ఏళ్ల వయసులో అనారోగ్యంతో మరణించారు.

## మరోసారి డెడ్ లైన్ పెట్టిన కోటంరెడ్డి

నెల్లూరు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. ప్రభుత్వంపై ప్రతీకారం తీర్చుకోడానికి సిద్ధమయ్యారు. రూరల్ నియోజకవర్గ సమస్యలపై పదే పదే గళమెత్తుతున్నారు. ఆయనకు భయపడి పనులు పూర్తి చేస్తున్నారని చెప్పలేం కానీ, రూరల్ సమస్యల పట్ల తమకు చిత్తశుద్ధి ఉంది అని నిరూపించుకోడానికి, ఇన్ చార్జ్ గా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పరువు కాపాడటానికి రూరల్ సమస్యలపై ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. ఇటీవల బారాషహీద్ దర్గా అభివృద్ధి పనులకు నిధులు ఇలాగే మంజూరయ్యాయి. షాదీమంజిల్ పనులు కూడా ఓ కొలిక్కి వచ్చాయి. ఈ దశలో ప్రభుత్వానికి మరో డెడ్ లైన్ పెట్టారు కోటంరెడ్డి. మే 15వ తేదీ లోపల ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోతే అందరిని కలుపుకొని నుడా ఆఫీసును పెద్దఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (నుడా) కార్యాలయానికి వెళ్లిన కోటంరెడ్డి.. నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డిని కలిశారు. సమస్యల చిట్టా ఆయనకు వినిపించారు. నుడా పరిధిలోకి వచ్చే వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ పనులు పూర్తి చెయ్యగలిగితే, ఆ ప్రాంతం నెల్లూరు నగరానికే తలమానికంగా మారుతుందని, జిల్లాలోనే మంచి పర్యాటక కేంద్రం, ఆధ్యాత్మిక క్షేత్రంగా తయారవుతుందని అన్నారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో వెంకయ్య నాయుడు, అప్పటి సీఎం చంద్ర బాబు నాయుడు, మంత్రిగా ఉన్న నారాణ, అప్పటి నగర మేయర్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మెన్ గా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ అభివృద్ధికి తోడ్పాటును అందించారని గుర్తు చేశారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. వైసీపీ హయాంలో పనులు ముందుకు సాగలేదని, కనీసం అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లలేకపోయామని చెప్పారు. తాను వైసీపీలో ఉన్నప్పటినుంచి ఈ సమస్యపై గళమెత్తుతున్నానని, ఇప్పుడు తాను పార్టీలో లేనని, మరింత ఉధృతంగా తన గొంతు వినిపిస్తానని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడిగా అనేక ప్రయత్నాలు చేశానని, అనేక సార్లు సీఎం జగన్ ని కలసి అభివృద్ధి కార్యక్రమాల గురించి అభ్యర్థించానని చెప్పారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. 17.50 కోట్ల రూపాయలతో ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ అభివృద్ధి చేయడానికి 6 నెలల ముందు టెండర్లు పిలిచామని, అప్పట్లో టెండర్లు పూర్తయిన ఇంకా పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో ముగ్గురు శాసన సభ్యుల్ని వైసీపీ సస్పెండ్ చేసింది. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి కూడా అజ్ఞాతంలోనే ఉన్నారు. రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా అనారోగ్యం కారణంగా కార్యకర్తలతో కలవడంలేదు

# గ్రూప్ 1,2 ఉద్యోగాలపాటు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి .. ఏఐవైఎఫ్




కర్నూలు, విభారె న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్ 1,2 ఉద్యోగాలపాటు మెగా డీఎస్సీ ద్వారా 50 వేల ఉపాధ్యాయ పోస్టులకు భర్తకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు అఖిలభారత యువజన సమాఖ్య ఆఫీస్ బేవర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్.లెనిన్ బాబు మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో సుమారు 20,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడంతో పాటు డిప్యూటీ తాసిల్దారు ,సబ్ రిజిస్టర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గ్రూప్ 2 ఉద్యోగాలు భర్తీ కి చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా వెంటనే నోటిఫికేషన్ విడుదల అవసరమని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ నోటిఫికేషన్ రాక వయోపరిమితి మించిపోయి నిరుద్యోగులుగా మారుతున్నారని దీనికి కారణం నిరుద్యోగులు కాదు ప్రభుత్వమే బాధ్యత వహించి ఉద్యోగ వయోపరిమితి పెంచాలని కోరారు. నిరుద్యోగులకు ఆదుకునేందుకు బ్యాంకులో వడ్డీ లేని రుణాలు ఇచ్చే స్వయం ఉపాధి కోసం తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం కూడా ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం అన్ని విద్యార్థి యువజన సంఘాలతో ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యోగాలు భర్తీ చేయలేని పక్షంలో నిరుద్యోగులకు నెలకు 15 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి 2019 ఎన్నికల సందర్భంగా మేం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతను ఆదుకుంటామని మాయమాటలు చెప్పిన వంటి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి యువతను మోసం చేయడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య విమర్శించారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి వాటిని భర్తీ చేసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత చేసే పోరాటాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యు కారుమంచి, జిల్లా నాయకులు రాజీవ్, బీసన్న ,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టం బజారులో దొరికే వస్తువు కాదు!

తిరుమల,ఏప్రిల్28: ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అథర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు. మనకున్న వనరులతో, మన శక్తియుక్తుల్ని వినియోగించి దక్కించుకునేవారే

జీవితంలో విజేతలవుతారు. ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడిలా అనుభవిస్తున్నాను- అని భావిస్తూ నిషక్యాపర్వతని అవలంబిస్తే ఫలితం శూన్యం. ఏ పని చేపట్టినా, ముందుగా తార్కిక విశ్లేషణ అవసరం. గతం, వర్తమానం, భవిష్యత్తు అంశాల ప్రాతిపదికన జీవన వ్యవహారాల్ని తీర్చిదిద్దుకోవాలి. గతానుభవాలు నేపథ్యంగా వర్తమాన వ్యవహార శైలిని మలచుకోవాలి. అప్పుడు భవిష్యత్తు ఆశామయంగా, ఆనంద యుతంగా భాసిల్లుతుంది. ఈ క్రమానుగత ప్రణాళికనే 'విజయ దర్శనం'గా శ్రీరాముడితో వసిష్ఠుడు పేర్కొన్నాడు.

# 4 వార్డు లో సీసీ రోడ్లకు భూమి పూజ

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో శుక్రవారం నాడు 6 వార్డు లో సీసీ రోడ్డు. కల్వర్టు కోసం భూమి పూజ చేసిన ఛైర్ పర్సన్ మాబున్నిసా. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ . 4 వార్డు లో 20 లక్షలతో సిమెంటు రోడ్డు కల్వర్టు కు భూమి పూజ చేసినట్లు తెలిపారు వార్డు యందు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి కోసం సీసీ రోడ్లు డ్రైనేజ్. కల్వర్టు నిర్మాణం త్వరలో .పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తబ్రేస్ . మున్సిపల్ డీఈ మదు కుమార్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టరేట్ అవార్డు అందుకున్న వడ్ల సుమంతా చారిని ఘనంగా సన్మానించిన కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి దంపతులు



కర్నూలు, ఏప్రిల్28విభారె న్యూస్ :అతి చిన్న వయసులో డాక్టరేట్ అవార్డును పొందినటువంటి వడ్ల సుమంతా చారిని కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి గారు ఆయన నివాసంలో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ కర్నూలు వాసి అయినటువంటి వడ్ల సుమంత్ ఆచారి అనే యువకుడు నిరంతరము ఎక్కడ సమస్య ఉంటే అక్కడ పోరాటాలు చేస్తూ అతనికి ఉన్నంత స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ప్రజాసేవ చేస్తూ సోషల్ ఆక్టివిటీస్ అందరికంటే ముందు నిరంతరం శ్రమిస్తున్నటువంటి వడ్ల సుమంతా చారి కి డాక్టర్ రావడం నిజంగా మాకు చాలా సంతోషాన్ని ఇస్తుంది అని రాబోయే రోజుల్లో ఇంకో ఎన్నో అవార్డులు పొందాలని ప్రజాసేవలో ఇంకా ముందడుగు వేయాలని పేద ప్రజలకు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆ భగవంతుడు వడ్ల సుమంతా చారి కి మంచి బంగారు భవిష్యత్తును ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి గారు అభినందించడం జరిగింది వడ్ల సుమన్ ఆచారి లాంటి యువకులు ఎంతోమంది సమాజసేవలో పాల్గొని దేశ అభివృద్ధికి పట్టణ అభివృద్ధికి కూడా తోడ్పాటు అందించాలని చెప్పేసి యూత్ కూడా పిలుపునిస్తానని కూడా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్ల శివశంకరాచారి, వెంకటస్వామి, సూర్య ప్రకాష్ ఆచారి, రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలోనే బిసిలకు ప్రాధాన్యత!!?



**కర్నూలుకు ఏ.పి.ఈ.ఆర్.సి. ప్రధాన కార్యాలయం కేటాయించిన సిఎంకు ధన్యవాదాలు ?**

**జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఉపాధి లేదనేది పూర్తిగా అవాస్తవం ?**

**బీసీలకు రూ.10 వేల కోట్లను ఖర్చు చేసిన ఘనత వైసిపిదే?**

**నారా లోకేష్ చేస్తున్నది అబద్ధాల యాత్ర ?**

**విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు బి.వై. రామయ్య**

కర్నూలు; ఏప్రిల్ 28 విభారెన్యూస్‌బిసిలకు వైయస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని వైయస్‌ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, కర్నూలు మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక బిర్లా కాంపౌండ్లోని జిల్లా పార్టీ ఆయన విలేకరులతో మాట్లాడారు.నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిందే చెబుతున్నారని, టిడిపి బిసిలకు చేసిందేమీ లేకపోయినా ఏదేదో చేసినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని బి.వై. రామయ్య మండిపడ్డారు. బిసిలు తమ ప్రభుత్వం, టిడిపి ప్రభుత్వంలో ఎంత లబ్ది పొందారో చంద్రబాబు, లోకేష్ బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. పనికిరాని ముట్లతో టిడిపి ప్రభుత్వం బిసిలను వంచించినందుకే గత ఎన్నికల్లో చావుదెబ్బ కొట్టారని, అది లోకేష్ గుర్తు పెట్టుకోవలన్నారు. కేవలం ఒక్క బీసీల కోసం రూ.10.60 వేల కోట్ల వైయస్ జగన్ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అడ్డదారిలో మంత్రి అయిన లోకేష్ అవివేకి ఇవన్నీ ఎలా తెలుస్తాయన్నారు. బిసిలకే కాదు ఏ వర్గానికి చంద్రబాబు ప్రభుత్వం మేలు చేయలేదన్నారు. లోకేష్ చేస్తున్నది పాదయాత్ర కాదు అబద్ధాల యాత్ర అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని కీలక పదవుల్లో అధికశాతం బీసీలు ఉన్నారని, చివరికి లోకేష్ తిరుగుతున్న ఇదే కర్నూలు జిల్లాలో ఒక మంత్రి, మేయర్, ఎమ్మెల్సీలతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో బీసీలు ఉన్నారనేది లోకేష్ తెలుసుకోవలన్నారు. 14 ఏళ్ళ చంద్రబాబు పాలనలో వాల్మీకులకు తీరని ద్రోహం చేశారని, దానికి భిన్నంగా సిఎం జగన్ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానించి న్యాయం చేస్తున్నారన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలుఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎ.పి.ఈ.ఆర్.సి.) ప్రధాన కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి బి.వై రామయ్య ధన్యవాదాలు తెలిపారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో మూడు రాజధానుల ఏర్పాటుకు ఇప్పటికే జగన్ శ్రీకారం చుట్టారని, అయితే టిడిపి అడ్డపడుతుందన్నారు. ఎంతో వెనుకబడిన కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేయడం కోసం కర్నూలును న్యాయరాజధానికి ప్రకటించి ఆ దిశగా న్యాయశాఖ కార్యాలయాలన్నీ కర్నూలుకు సిఎం తరలిస్తున్నారన్నారు. హామీ ఇవ్వని కార్యాలయాలు కూడా కర్నూలులో ఏర్పాటు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.పశ్చిమ ప్రాంతంలో వలసలు ఆనవాయితీజిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఉపాధి లేదనే లోకేష్ వ్యాఖ్యలను బి.వై. రామయ్య ఖండించారు. అక్కడ కొన్ని దశాబ్దాల నుంచి వలసలు వెళ్ళడం ఆనవాయితీగా వస్తుందని స్పష్టం చేశారు. వాటిని గత ప్రభుత్వాలు కూడా నివారించలేకపోయనన్నారు. అంతేతప్ప ఉపాధి లేదనేది పూర్తిగా అవాస్తవమన్నారు. ఈ నెల 26న మంత్రాలయం నియోజకవర్గంలో రైతుల సమావేశంలో లోకేష్ అన్ని అబద్ధాలే ఆడరన్నారు. రైతుల కోసం గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఏం చేశాయనేది రైతులందరికీ తెలుసన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ ఆచారి, వైసిపి విద్యార్థి జిల్లా అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మణిరెడ్డి, నాయకులు బత్తుల లక్ష్మికాంతయ్య, కురుబ అనిల్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ కు జాబిద్ సేవలు మరువలేనివి



**ఎపియూడబ్ల్యుజే రాష్ట్రకార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ లాల్**

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా ఎపియూడబ్ల్యుజే జిల్లా సహాయ కార్యదర్శి జాబీద్ సేవలు యూనియన్ కు మరువలేనివని ఎపియుడబ్ల్యుజే రాష్ట్రకార్యవర్గసభ్యులు శ్యాం సుందర్ లాల్ అన్నారు.నంద్యాలలో జరిగిన సంతాపసభలో ఆయనతో పాటు గౌరవాధ్యక్షులు జనార్దనరెడ్డి , శశిశేఖర్ శర్మ, అధ్యక్షులు మధు, చలంబాబు, కార్యదర్శి ఉస్మాన్ లతో పాటు సాయివర్మ, చల్లా మధు, ప్రదీప్ పలువురు సీనియర్ , జూనియర్ పాత్రికేయులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి యూనియన్ కు ఎంతో సేవ చేశారన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. ప్రతి పాత్రికేయుడుతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. టెక్నికల్ గా ఎంతో అనుభవం పాత్రికేయులకు ఉపయోగపడిందన్నారు. పాత్రికేయులకు తెలియని విషయాలను తెలియజేస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జాబీద్ ఈనెల 17న గుండెపోటుతో మృతి చెందారన్నారు. పాత్రికేయ వృత్తిలో ఎంతో వత్తిడి ఉంటుందని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. చివరిగా నంద్యాల జిల్లా మహాసభలో ఆయన సేవలను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు.

# కూరగాయల మార్కెట్ ను తనిఖీ చేసిన కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28 విభారె న్యూస్ :-. నంద్యాల పట్టణంలో శుక్రవారం నాడు ఆకస్మికంగా కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి తనిఖీలు చేసి వారికి తగు సూచనలు చేశారు. రోడ్డు పై వ్యాపారం చేయడం వల్ల పాద చారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే శానిటేషన్ కు సంబంధించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు పక్కన షాపు యజమానులు సరుకులు వుంచకుండా చూడాలని సూచించారు . ఈ తనిఖీల్లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద రెడ్డి. వార్డు కౌన్సిలర్. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# 6 వార్డు లో సీసీ రోడ్లకు భూమి పూజ



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో శుక్రవారం నాడు 6 వార్డు లో సీసీ రోడ్డు. కల్వర్టు కోసం భూమి పూజ చేసిన ఛైర్ పర్సన్ మాబున్నిసా. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ . ఆరవ వార్డు లో 20 లక్షలతో సిమెంటు రోడ్డు కల్వర్టు కు భూమి పూజ చేసినట్లు తెలిపారు వార్డు యందు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి కోసం సీసీ రోడ్లు డ్రైనేజ్. కల్వర్టు నిర్మాణం త్వరలో .పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పురంధర్ కుమార్. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కౌన్సిలర్ సదారణ సమావేశం

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28 విభారె న్యూస్ :- నంద్యాల మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పురపాలక సంఘము నందు శనివారం ఉదయం 11 గంటలకు ఛైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన తో . కౌన్సిల్ హాలు నందు సమావేశం జరుగునని తెలిపారు. కావున సదరు సమావేశానికి ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది హాజరు కావలసినదిగా కోరారు.



# మోడీ,అమిత్ షాలనుండి భార తదేశాన్ని కాపాడుకుందాం




.కర్నూలు, ఏప్రిల్ 28విభారె న్యూస్ : వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వ రకు నిర్వహిస్తున్న ప్రచార బేరి కార్యక్రమం ఇందిరా గాంధీ నగ ర్,రెవిన్యూ కాలనీ,ఇల్లూరు నగ ర్,సీతారాం నగర్ లో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా కూడళ్ళలో సిపిఎం నగర కార్య దర్శి టి.రాముడు,సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డిల అ ధ్యక్షతన జరిగిన సభలలో సి. పి.ఎం.జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు పి.నిర్మల,పి.యస్.రా ధాక్రిష్ణ,సి.పి.ఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,సి.పిఎం సి.పి.ఐ జిల్లా నాయకులు జి.న గేష్,గార్లు మాట్లాడుతూ మోడి ప్రధాని పదవి చేపట్టి 9 సం.రాలు పూర్తయినది. కానీ ఆయన 2014 ఎన్నికల కంటే ముందు నేను అధికారంలోకి వస్తే దేశానికి మంచి రోజులు (అచ్చేదిన్) వస్తాయి. దేశంలోని బడా స్విట్జర్లాండ్ లాంటి దేశా లో లక్షలాది కోట్ల రూపాయలు నల్లధనాన్ని దాచుకున్నారు. వాటిని బయటికి తీసి మన దేశంలో ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖా తాలకు జమ చేస్తానని అందు కోసం జన్ ధన్ అకౌంట్లో ఓపెన్ చేసుకోమన్నారు. దానితోపాటు ప్రజలపై వేస్తున్న భారాలు (ని త్యవసర వస్తువుల ధరలు పెం పుదల,పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ ధరలు అదుపు చేసి) తగ్గిస్తారని,సంవత్సరానికి రెం డు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరు ద్యోగ సమస్య పరిష్కరిస్తారని, అవినీతి రహిత పాలనను అం దిస్తానని ఈ హామీలు ఇచ్చిన మోడీ వాటన్నింటినీ తుంగలో తొక్కేసి విపరీతంగా పెట్రోల్ డీజిల్ 100 గ్యాస్ ఇస్తే నిత్యవసరం వస్తువులు ధరలు పెంచి విపరీతంగా ప్రజలపై భా రాలను మోపుడమే పనిగా పె ట్టుకున్నాడు.మరోపక్క ఉద్యో గాలు ఇచ్చే సంగతి దేవుడికెరు క అంతా ఎంతో ఉద్యోగ అవకా శాలు ఉండి, మన దేశ సంపద ను సమకూర్చే ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు ఇన్సూ రెన్స్ విమానాయాలను నౌకా శ్రయాలు రైల్వే రంగం లాంటి వాటిని కారుచౌకగా అదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి లక్షల కోట్ల రూపాయలు సంపాదించు కో వడానికి అవకాశాలు కల్పిస్తున్నాడు. మరోపక్క కార్పొరే షన్లు యదేచిగా దోచు కోవడా నికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉంటాయని ఉంటాయని కార్మి క చట్టాల్లోనే మార్పులు తీసుకో వడం జరిగింది. ఇటువంటి ప్ర జా వ్యతిరేక విధానాలపై చేసే పోరాటాలను బలహీనపరచా లని మతోన్మాదాన్ని,కులత త్వాన్ని,ప్రాంతీయతత్వాన్ని, రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్నారు. వీటితోపాటు రాష్ట్ర విభజన సందర్భంగా కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక హోదా,వెనుకబడిన ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ఇ వ్వాలని ఆరోజు ఎన్నికల సం దర్భంగా మాటల చెప్పిన మోడీ హోదా లేదు ప్యాకేజీ లేద ని కరాఖండిగా చెప్పేశాడు. మన రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీకై కేంద్రంతో గట్టిగా మాట్లాడకుండా కేంద్రం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లకు వందవాడుతూ ప్రజలపై న భారాలను మోపుడమే పని గా పెట్టుకున్నాడు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 33 మంది ప్రాణ త్యాగాలు,వంద లాదిమంది ప్రజాప్రతినిదుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు అడ్డు చెప్పలేకపోయాడు. విద్యుత్ ఛార్జీలు ఆర్టీసీ చార్జీలు ఇంటి పన్నులు పెంచడంతో పా టు అద నంగా చెత్త పన్నును వేయడం జరిగింది. వీటితో పా టు ఆందోళనలు పోరాటాలు చేసే వారిని ఉక్కుపాదంతో అలసి వేయడం జరుగుతుంది. కాబట్టి ఇటువంటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలు పైన ప్రజలందరూ సమైక్యంగా పోరా టం చేయాలనె విషయాలని ప్రజలకు తెలియ చెప్పడానికి సిపిఎం సిపిఐ పార్టీలుగా ఈ ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ప్రజలందరూ మా పోరాటాలకు తోడ్పాటు అందించవలసిందిగా కోరుచున్నామని చెప్పడం జరిగింది.ఇ కార్యక్రంలో సిపియం నాయకులు కె .అరుణ,సుజాత,కుమారి,పర్విన్,పద్మ,కె .సుదాకరప్ప,యేసు,శంకర్,మహమ్మద్ రఫీ,భాస్కర్,రోశయ్య,విజయ్,విక్రమ్,ఉశేన్ భాషా,రంగప్ప వామపక్షపార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచార సభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

**కె ప్రసాద్ సీపీఐ పట్టణ కార్యదర్శి**

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28 విభారె న్యూస్ :-. సిపిఐ .సిపిఎం.జాతీయ సమితి పిలుపుమేరకు నంద్యాలలో సిపిఐ. సీపీఎం. పట్టణ సమితిల ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని గద్దె దించుదాం.భారతదేశాన్ని కాపాడుకుందాం.అంటూ ఈనెల 14 నుండి ప్రారంభమైన ప్రచార బేరి నిన్న సాయంకాలం 6 గంటలకు వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ ఆవరణలో ముగింపు సభ నిర్వహించడం జరిగిందని సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ తెలిపారు. . ఈ ముగింపు సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపిన సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్. .




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190